బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం పక్కా

- ఆలేరు, భువనగిరిలో భారీ మెజార్టీతో గెలుపు
- స్వార్థ ప్రయోజనాల కోసమే కొందరి పార్టీ మార్పు
- కాంగ్రెస్‌లో అంతా పైసల మాయ.. రాత్రికి రాత్రికే టికెట్లు అమ్ముకుంటున్రు..
- టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఓ నీటి బుడగ..
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం పక్కా అని.. ఆలేరు, భువనగిరిలో భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గ్రామ స్థాయిలో పార్టీ బలంగా ఉన్నదని, కొంతమంది నేతలు తమ స్వార్థ ప్రయోజనాల కోసమే పార్టీని వీడుతున్నట్లు విమర్శించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలాంటి అవకాశాలు లేకున్నా తమలాంటి నేతలు కేసీఆర్ నాయకత్వాన్ని నచ్చి బీఆర్ఎస్‌లో పనిచేస్తున్నట్లు చెప్పారు. సిద్ధాంతాలు కలిగిన కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అయ్యిందని, ఇప్పుడున్న కాంగ్రెస్‌కు తలాతోక లేదన్నారు. కాంగ్రెస్‌లో అంతా పైసల మాయ నడుస్తున్నదని, డబ్బులు ఇస్తే ఆ పార్టీకి సంబంధం లేని వారికి కూడా రాత్రికి రాత్రే టికెట్లు ఇస్తున్నారని ఆరోపించారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హైప్ క్రియేట్ చేయడంలో దిట్ట అని, యాక్టింగ్ చేయడంలో ఆయనను మించి నోళ్లు లేరని, ఆయనో నీటి బుడగ అని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటినీ చేరాయని చెప్పారు. భవిష్యత్‌లో కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో కూడా సమర్థవంతంగా అమలవుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ బీమా, 400కే గ్యాస్ సిలిండర్, పేదలకు సన్న బియ్యం, ఆసరా పింఛన్లు పెంపు, రైతు బంధు రూ.16 వేలు, అర్హులైన మహిళలకు నెలకు రూ.3వేల భృతి తదితర పథకాలకు కేసీఆర్ మ్యానిఫెస్టో ద్వారా హామీ ఇచ్చారన్నారు. మూడోసారి అధికారంలోకి రాగానే ఇవన్నీ అమలు చేసి చూపిస్తారన్నారు.

ప్రజల మనిషి పైళ్ల శేఖర్‌రెడ్డి..

భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రజల మనిషి అని, ఆయన విజయం కోసం అంతా కలిసి పని చేయాలని, మూడోసారి అండగా ఉండి అఖండ మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రానికి సీఎం కేసీఆరే శ్రీరామరక్ష అన్నారు. ఒంటి చేత్తో పార్టీని నడిపిస్తున్నట్లు చెప్పారు. స్వరాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని, భువనగిరి, ఆలేరు నియోజక వర్గాల్లో భారీ మెజారిటీతో తమ పార్టీ అభ్యర్థులు గెలవబోతున్నట్లు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే కిశోర్ గెలుపు బాధ్యత అందరిది

- డీసీసీబీ డైరెక్టర్ సైదులు

తుంగతుర్తి : వెలుగుపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ సైదులు

తుంగతుర్తి, అక్టోబర్ 27 : తుంగతుర్తి గడ్డపై మరోమారు గులాబీ జెండా ఎగుర వేయాలని, బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ హాట్రిక్ విజయం సాధించేలా అందరూ బాధ్యత తీసుకోవాలని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. మండలంలోని వెలుగుపల్లి, గానుగుబండ, సూర్యతండా, వెంపటి, అన్నారం గ్రామాల్లో గడప గడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే 29న తిరుమలగిరిలో జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, సూర్యతండా సర్పంచ్ యాకూనాయక్, గుండగాని రాములుగౌడ్, గుండగాని శ్రీను, దుర్గయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లెపాక రాములు, కార్మిక విభాగం నియోజక వర్గం ఇన్‌చార్జి గౌడిచర్ల సత్యనారాయణ, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు చిట్యాల మల్లయ్య, రైతు బంధు సమితి కో-ఆర్డినేటర్ అల్లం శ్రీరంగం పాల్గొన్నారు.

మోత్కూరులో ఇంటింటి ప్రచారం..

మోత్కూరు : బీఆర్ఎస్ తుంగతుర్తి నియోజక వర్గం అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను మళ్లీ గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మోత్కూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని నాల్గొవ బూత్‌లో ఇంటింటా ప్రచారం చేసి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గనగాని నర్సింహ, బీఆర్ఎస్ నాయకులు కూరెళ్ల పరమేశ్, రమేశ్, నాగేశ్, మహేశ్, శ్రీశైలం, నాగరాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై అవగాహన..

మద్దిరాల : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, మ్యానిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించారు. కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్ఏ రజాక్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

మోత్కూరులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

మద్దిరాలలో ప్రచారం చేస్తున్న రైతు బంధు సమితి జిల్లా కో ఆర్డినేటర్ ఎస్ఏ రజాక్

అభివృద్ధిని గడపగడపకూ వివరించాలి

అర్వపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ వీరప్రసాద్‌యాదవ్

నూతనకల్, అక్టోబర్ 27 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడప గడపకూ వెళ్లి వివరించి బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో 29న తిరుమలగిరిలో జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరుతూ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో జడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూరెడ్డి సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు లింగారెడ్డి, సాయిల్, గంగయ్య, సత్తయ్య, లింగయ్య, నాగేశ్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

తిరుమలగిరి : ఈ 29న తిరుమలగిరిలో నిర్వహించే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సూర్యాపేట జిల్లా సభ్యుడు కందుకూరి లక్ష్మయ్య అన్నారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. తుంగతుర్తి నియోజక వర్గాన్ని సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఎంతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు.

నాగారం : తిరుమలగిరిలో నిర్వహించే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని 9వ వార్డులో గడప గడపకు ప్రచారం నిర్వహించి డోర్ టూ డోర్ స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో కడియం పరమేశ్వర్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలుక సైదులు, వార్డు సభ్యుడు చిప్పలపల్లి మౌని కాసోమనర్సయ్య, ఎస్ఎంసీ చైర్మన్ చిప్పలపల్లి మల్లేశ్, మల్లయ్య, క్రాంతికుమార్, లక్ష్మణ్, వెంకటేశ్, చరణ్, వీరేశ్, బన్నీ, శివ పాల్గొన్నారు.

అర్వపల్లి : ఈ 29న తిరుమలగిరిలో జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు. అర్వపల్లి, పర్సాయపల్లిలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే కిశోర్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు జరిగిన అభివృద్ధిని గడపగడపకూ వివరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బైరబోయిన సునీతారామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మాశ్రీనివాస్, ఉప సర్పంచ్ ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కడారి నరేశ్ పాల్గొన్నారు.

నూతనకల్ : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్లయ్య

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ స్నేహలత

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- ఎంపీపీ స్నేహలత

తిరుమలగిరి, అక్టోబర్ 27 : అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఎంపీపీ స్నేహలత అన్నారు. శుక్రవారం మండల షిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆయా శాఖల పనితీరును పర్యవేక్షించి, గ్రామాల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అంజలి, ఎంపీడీఓ ఉమేశ్ చారి, పీఏసీఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

పిల్లల బరువును పోషణ్ ట్రాక్‌లో నమోదు చేయాలి

నూతనకల్, అక్టోబర్ 27 : పిల్లల బరువు, ఎత్తు కొలతలను పోషణ్ ట్రాక్‌లో నమోదు చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజులత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. సమ్, మమ్ పిల్లలను గుర్తించి వారికి సమీప ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య పరీక్షలు చేయించాలన్నారు. మెనూ ప్రకారం ఫీడింగ్ అందించాలని సూచించారు. సమయపాలన పాటిస్తూ సేవలు అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

భువనగిరికలెక్టరేట్ : తుక్కాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా సహకార అధికారి శ్రీనివాస్

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 27 : మండలంలోని తుక్కాపురం, బొమ్మాయిపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో క్లస్టర్ అధికారి వెంకట్‌రెడ్డి, ఏఈఓ మౌన్యరెడ్డి, సీఈఓ రామలింగాచారి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్, మందోళ్లగూడెం, నేలపట్ల, ఎస్.లింగోటం, జైకేసారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కో ఆపరేటీవ్ అడిట్ అధికారి పి.ప్రవీణ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఓ ముత్యాల నాగరాజు, మానిటరింగ్ అధికారి ఎండీ జమాల్, ఏఎంసీ కార్యదర్శి యల్లయ్య, సింగిల్ విండో సీఓ వై.రమేశ్, ఏఈఓలు వెన్నెల, డబెరా, శంకరయ్య పాల్గొన్నారు.

మోత్కూరు : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ముశిపట్లలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య వీఓ జాన్సీ, ప్రతినిధులు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించాడు. అనంతరం ప్రొద్దటూర్, ఏదుళ్లగూడెం, పహిల్వాన్‌పూర్, దాసిరెడ్డిగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి వహీద్, ఏఈఓ శృతి, పీఏసీఎస్ కార్యదర్శి అమరేందర్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలంలోని దత్తాయపల్లి, ఇబ్రహీంపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం యాదగిరి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కో ఆపరేటీవ్ ఆడిట్ అధికారి ప్రవీణ్